# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 27 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## టీవీఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో..

## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు



2



ఎత్తైన శిఖరాలను అధిరోహిస్తున్న

## తెలంగాణ ముద్దుబిడ్డ తులసిరెడ్డి

- ప్రపంచంలోని ఎత్తైన శిఖరాన్ని అదిరోహించడమే లక్ష్యంగా పెట్టుకున్న యువకుడు
- జనవరి 22న 6960 మీటర్ల ఎత్తైన దక్షిణ అమెరికా అకోమ్ కాంగ్వా పర్వతారోహన చేసిన తులసి రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ గ్రామ యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 22 న దక్షిణ అమెరికా లో సముద్రమట్టానికి 6960 మీటర్ల ఎత్తులో ఉన్న అకొంకాంగ్వా పర్వతాన్ని అధిరోహించి భారత జెండాను విజయవంతంగా ఎగురవేసారు. తులసిరెడ్డి గతంలో కూడా రష్యాలోని ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ పర్వతాన్ని, ఆఫ్రికా కండంలోని కిలిమంజారో పర్వతాన్ని, లడక్ లోని స్టాక్ కాంగ్రీ పర్వతాన్ని అధిరోహించి సత్తా చాటారు. ప్రపంచ పర్వత శిఖరాలను అధిరోహిస్తూ తమ గ్రామానికి మంచి పేరు తెస్తున్న యువకుని సాహసాన్ని, పట్టుదలను యువత ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి

# సంక్షేమ ఫలాలు

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చింతపల్లి, జనవరి 26(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన నెల్వలపల్లి గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పని చేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకే అందాలని, ఇంకా ఎవరైనా మిగిలిపోయినా గాని, పేర్లు జాబితాలో లేకున్నా గాని నమోదు చేసుకోవచ్చున్నారు. దేవరకొండ ప్రాంతం నుంచి ఒకప్పుడు వలసలు వెళ్ళేవారని, ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ ప్రాంతం సస్యశ్యామలంగా మారబోతోందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, ఆర్ డి ఓ. రమణా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు గోవర్ధన్,శ్రీనివాస్ యాదవ్, తాసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపి డి ఓ. సుజాత,ఏ ఓ. శ్రావణ కుమారి,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

- పిల్లలతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్
- పాఠశాలల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- పిల్లలతో కలిసి సందడి చేసిన ప్రణవ్



వివరాలు 2లో



## బాధ్యతారహితంగా మున్సిపల్ కమిషనర్

- ప్రోటోకాల్ వివాదం
- ఆహ్వానం పలికినా ఎమ్మెల్యేకు అవమానం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి

**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపల్ వీడ్కోలు సమావేశానికి మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను ఆహ్వానం అందజేసి ఎమ్మెల్యే రాకముందే మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తో అధికారిక కార్యక్రమాన్ని జరిపించడం మున్సిపల్ కమిషనర్ బాధ్యతారహితమని కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ స్థానంలో

మిగతా2లో

## బాధ్యతారహితంగా మున్సిపల్ కమిషనర్

(మొదటిపేజీ తరువాయి..)
కూర్చొని మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు? ఎమ్మెల్యే కు జరిగిన అవమానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,అలాగే కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి,లక్ష్మీ నారాయణ,కొంపల్లి సురేందర్ రెడ్డి, ఖలీల్, ఖదీర్,గంధసిరి బిక్షపతి, యాకూబ్, కారంపూడి ఉపేందర్, కొండం దశరథ్,కుడితి నరసింహారెడ్డి,గుండగాని వెంకన్న, యాకూబ్,సాజిద్,అప్సర్,సర్వర్ పాషా,బానోతు నరేష్,మంగీలాల్,బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- పిల్లలతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్
- పాఠశాలల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- పిల్లలతో కలిసి సందడి చేసిన ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలోగల ప్రభుత్వ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొనీ,మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్న-కోఠి ఆధ్వర్యంలో పిల్లలకు క్రీడా దుస్తులను పంపిణీ చేసి,క్రీడల్లో ఉత్తమప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఏదైనా ఒక సబ్జెక్టును ఎంచుకొని ఆ రంగంలో ముందుకు వెళ్లాలని సూచించారు.విద్యార్థులు తల్లి,తండ్రి తో పాటు గురువును దైవంగా భావించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపెట్టడం సంతోషాన్ని కలిగించిందని ఇదే క్రమంలో మరింత ముందుకు వెళ్లి దేశ స్థాయిలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ కౌన్సిలర్ దేశినీ రాధా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోదాడ, జనవరి 26 (నినాదం న్యూస్):** పట్టణంలో పలు కార్యాలయాల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా మండలి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళలకు ఏర్పాటుచేసిన ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయి పంపిణీ చేశారు. పట్టణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మహిళా మండలి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, పార సీతయ్య, నేను సులోచన, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో..
# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు





- అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యాబోధన అభినందనీయం
- ఆస్కానీ మారుతి సాగర్, ఎస్సై సత్యనారాయణ

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ టివిఆర్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటే సంబరాల మధ్య నిర్వహించారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కా నీ మారుతీ సాగర్, ఎస్సై సత్యనారాయణ లో ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముఖ్య అతిథులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకలు టివిఆర్ సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. టివిఆర్ మోడల్ హై స్కూల్ కు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ ప్రేమ్ సాగర్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా , ఎస్ ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్ స్కూల్ కి " ఎస్ ఐ సత్యనారాయణ " ముఖ్యఅతులుగా పాల్గొని జాతీయ జెండాను జండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దేశభక్తితో స్వాతంత్ర్య సమరయోధులను తలపిస్తూ సంస్కృతిక నృత్య ప్రదర్శనలు, హిమాలయ పర్వతాలను తలపించే పిరమిడ్స్ చేస్తూ వాటిపై జెండాను నిలిపి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్, ఎస్ఐ సత్యనారాయణలు మాట్లాడుతూ టివిఆర్ విద్యాసంస్థలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థలలో క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో నిష్ణాతులుగా చేయుటకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రోత్సహించడం ఈ విద్యా సంస్థల ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా నడుస్తూ మానవ హక్కులను సక్రమ పద్ధతిలో ఉపయోగించుకోవాలని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా తయారు చేయించిన చిల్డ్రన్స్ ప్లే పార్కును మారుతి సాగర్" చేతుల మీదుగా ప్రారంభించారు. " ప ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఆట వస్తువులతో, రబ్బర్ మ్యాట్ వేసి సుమారు 9 లక్షలు వెచ్చించి ఒక పార్కును ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వాపోయారు. మానసిక ఉల్లాసం, జిజ్ఞాసతో విజ్ఞానవంతులుగా ఎదగడానికి దోహదపడతాయని కొనియాడారు. విద్యార్థులు నిబద్ధత తో, క్రమశిక్షణతో ఎదగాలని ఎంచుకున్న లక్ష్యం దిశగా విద్యను కొనసాగించాలి. సక్సెస్ పొందాలంటే ఫెయిల్యూర్స్ ఎదురైనప్పుడు మనోధైర్యంతో ముందుకు సాగి ఆ అనుభవంతో సక్సెస్ నీ అవలీలగా పొందవచ్చని తెలియజేశారు. తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల చదువుపై క్రమశిక్షణతో కూడిన మక్కువను పెంచుకొని ఇష్టంగా చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టివిఆర్ సత్యవాణి పాఠశాలల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి విచ్చేసిన తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధ్యాపక బృందానికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

### రణపంగు ప్రవీణ్ కుమార్



**కోదాడ,జనవరి 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వ బడులలో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం అని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ హైదరాబాద్ లో రికవరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రణపంగు ప్రవీణ్ కుమార్, సహోదరుడు రణపంగు నవీన్ కుమార్ లు ఆదివారం అన్నారు.76 వ గణతంత్రం దినోత్సవం ్సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, గైడ్స్ ,పరీక్షా సామాగ్రి అందించి వారిని అభినందించి మాట్లాడారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. పరీక్షల్లో మంచి మార్కులు తీసుకువచ్చి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ ని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బెజవాడ శ్రావణ్, ప్రధానో పాధ్యాయులు కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్ర దేశంలో మాకు లేదా స్వాతంత్ర్యం : బిఆర్ఎస్ నాయకులు



**కొడంగల్ (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్, దుద్యాల, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల పరిధిలోని బిఆర్ పార్టీ ముఖ్య నాయకులను ఆదివారం రోజు వేకువజామున పోలీసులు అరెస్టు చేసి మధ్యాహ్నం 1 గంటల తర్వాత వదిలిపెట్టారు. బొంరాస్ పేట్ మండలం లోని బిఆర్ ఎస్ నాయకులలో గుండుగారి తిరుపతయ్య బండశ్రీనివాస్,రవిగౌడ్, ఎస్ కె జలీల్, లను తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం వరకు, కొడంగల్ పట్టణంలోని మధుసూధన్ యాదవ్, రమేష్ బాబు మున్సిపల్ కార్యాలయం లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం ఇంటికి వెళ్తున్న క్రమంలో పోలీసులు పోలీసు స్టేషన్ కి తీసుకెళ్లి మధ్యాహ్నం ఒంటిగంటవరకు కూర్చోబెట్టుకున్నారు. దుద్యాల మండలంలోని మడిగెశ్రీనివాస్ తోపాటు మరో ఇద్దరినీ,దౌల్తాబాద్ మండలం లోని మైపాల్ రెడ్డి లను ఉదయం 8 గంటలకు తీసుకెళ్లి ఉదయం10 గంటల తర్వాత వదిలిపెట్టారు. బొంరాస్ పేట్ మండలం లో అరెస్టైన బిఆర్ ఎస్ నాయకులు పోలీసు స్టేషన్ లో మాట్లాడుతూ,ఈదేశానికి స్వాతంత్ర్య అనంతరం గణతంత్ర పాలన ఏర్పడి 75 ఏళ్ళు గడుస్తున్నా, గణతంత్ర దినోత్సవం లో మమ్మల్ని పాల్గొననీయకుండా అరెస్టులు చేయడమేంటనీ మండిపడ్డారు.జాతీయ జండా కు మేం వందనం సమర్పించుకోరాదా?మేం చేసిన నేరమేంటని నిలదీశారు. ముఖ్యమంత్రి వస్తుంటే మేమేమైనా నిరసనలకు పిలుపునిచ్చామా?లేకా ముఖ్యమంత్రి రాకను వ్యతిరేకించామా?ఇలాంటి వాటికి పాల్పడలేదని, ముఖ్యమంత్రి రాకతో మాకెలాంటి అభ్యంతరం లేదని, ఈప్రాంత అభివృద్ధిని కోరుకుంటున్నామనీ, ముఖ్యమంత్రి హయాంలో మాప్రాంతం అభివృద్ధి జరుగుతుంటే సంతోషిస్తామని ఇలా అరెస్టు చేయడం సరికాదన్నారు.గణతంత్ర దినోత్సవం రోజున ఇలా అరెస్టు చేయడమంటే మాకు స్వాతంత్ర్యం రాలేదన్నట్లుగా, మేమింకా నిర్భందంలోనే ఉన్నట్లుగా వారు ఆక్రోశం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవాలనే ఉద్దేశం తమకు లేదనీ,తమ పార్టీ కూడా అలాంటి ప్రకటనలు చేయలేదనీ, ప్రశాంతంగా ఉన్న మమ్మల్ని అరెస్టు చేయడమంటే ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హక్కును హరించడమేనన్నారు.

## ఉత్తమ పాఠశాలగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలి

- కావేరి సీడ్స్ అధినేత గండవరం భాస్కరరావు
- 76 గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గుండవరం
- గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



**భీమదేవరపల్లి జనవరి 26 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని గట్ల నరసింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కావేరి సీడ్ అధినేత గుండవరం భాస్కరరావు అన్నారు. ఆదివారం 76 గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవధానుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా అన్నారు. పిల్లలు ఆంగ్ల భాషలో చేసిన ఉపన్యాసాలను ఆయనకు ఆనందాన్నిచ్చాయని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు పలువురుని అలరించాయి. క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు కావేరి సీడ్ అధినేత గుండవరం భాస్కరరావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మరో ముందడుగు

- మండల కేంద్రంలో నాలుగు పథకాలు ప్రారంభం
- అర్హులకే సంక్షేమ పథకాలు
- మండల ప్రత్యేక అధికారి అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాస్



**భీమదేవరపల్లి జనవరి 26 (నినాదం న్యూస్):** ప్రజా ప్రభుత్వం లో మరో ముందడుగు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్టు జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రము లోని భీమదేవరపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు రైతు భరోసా 456, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 64, రేషన్ కార్డులు 288, ఇందిరమ్మ ఇండ్లు 199 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. 4 పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు అధికారులు ప్రోసిడింగ్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఏపీవో కుమారస్వామి, వ్యవసాయ అధికారిని పద్మ, ఎంపీఓ నాగరాజు, ఎంఈఓ సునీత రాణి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన మంత్రి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కొమురయ్య , డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, తహసిల్దార్ విజయ భాస్కర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాలకు.. శ్రీకారం

- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా
- 71 గ్రామపంచాయతీ లో ప్రారంభం
- మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక
- జాబితాల కోసం అధికారుల అర్ధరాత్రి వరకు కసరత్తు
- పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

**కోదాడ,జనవరి 26(నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుంచి అమలు చేస్తున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారాయి.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ ,సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో సూర్యాపేట జిల్లాలో మున్సిపాలిటీ లు వార్డుల వారిగా గ్రామసభలు జరిగాయి.. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలో ఇందులో నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లో 844, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 475 గ్రామపంచాయతీలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలోలు గ్రామ సభలు నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికంగా గ్రామ సభలు మారాయి. ప్రభుత్వం నిర్వహించిన కుల గణన జాబితా నుంచి, ప్రజాపాలన గ్రామసభలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నల్లగొండలో 31 మండలాలు, సూర్యాపేటలో 23, యాదాద్రి భువనగిరిలో 17 మండలాలు ఉండగా నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 31 గ్రామపంచాయతీలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 421 గ్రామపంచాయతీలో ఉండగా 17 గ్రామపంచాయతీలో ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల గాను 475 గ్రామపంచాయతీలో గాను 23 గ్రామపంచాయతీలో ఇవ్వాలని ఆదేశాలు అందాయి. గణతంత్ర వేడుకలు ముగిసిన తర్వాత నియోజవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అధికారులు సమక్షంలో లబ్ధిదారులకు నాలుగు పథకాల మంజూరి పత్రాలను అందజేశారు. జాబితాల కోసం అధికారుల. అర్ధరాత్రి వరకు కసరత్తు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అమలు చేస్తున్న పథకాల జాబితాను సంసిద్ధం చేయడానికి అధికారులు ఆదివారం అర్ధరాత్రి వరకు కసరత్తు చేశారు. ఇందిరమ్మ రైతు భరోసా రైతులకు చెల్లించడానికి 16 నుంచి 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు గ్రామ సభల్లో చదివిన జాబితాను తుది మెరుగులు దిద్ది లబ్ధిదారులకు అందజేసారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితా గ్రామ సభల్లో వెల్లడించినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇళ్ళను నిర్మిస్తామని ప్రకటించిన



ప్రభుత్వం ప్రస్తుతానికి ఇంటి జాగా ఉన్నవారికి ఇల్లు కట్టిస్తామని చెప్తున్నప్పటికీ అర్హుల జాబితాను 100% మంజూరు పత్రాలను అందజేశారు...

**మంజూరు పత్రాలు పంపిణీ..**

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన కోదాడ మండలంలోని గుడిబండ, చిలుకూరు మండలంలోని ఆర్లగూడెం, మునగాల మండలంలోని తాడువాయి, నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం, మోతే మండలంలో విబులాపురం, అనంతగిరి మండలంలోని లక్కవరం గ్రామాలలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఆయా పథకాలకు ఎంపికైన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు పంపిణీ చేసారు. ఇందుకోసం ఆయా బాధ్యతలను అధికారులకు అప్పగించారు. రేషన్ కార్డుల జారీని తహసీల్దార్, ఇందిరమ్మ ఇండ్ల మంజూరును ఎంపీడీవో, రైతుభరోసాకు మండల వ్యవసాయాధికారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకి ఉపాధి ఏపీవో ఇన్చార్జిగా వ్యవహరించేలా ఆదేశాలు ఇచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కార్యక్రమం ప్రారంభించి సీఎం వీడియోతో కూడి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఇది వరకే ప్రకటించిన ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామాల్లో ఎంతమంది లబ్ధిదారులు ఉంటే అంతమందికి మంజూరు పత్రాలు ఇవ్వాలని ఆదేశించడం.. మిగిలిన గ్రామాల లబ్ధిదారుల పరిస్థితి ఏంటోనని అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎంపిక గ్రామాల్లో ఆనందం వ్యక్తమవుతుండగా.. మిగిలి గ్రామాల్లో నిరాశ కనిపిస్తోంది. ఏ ఒక్క వార్డును ఎంపిక చేయలేదు గ్రామీణ ప్రాంతాల్లో ఆయా పథకాలను అమలు చేసేందుకు గ్రామాలను ఎంపిక చేసిన అధికారయంత్రాంగం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పురపాలక పరిధిలో ఏ ఒక్క వార్డును ఎంపిక చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. తామేం తప్పు చేశామనే వాదనలు పట్టణవాసుల్లో వినిపిస్తోంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా లబ్ధిదారుల వివరాలు ఇంకా ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభం కాకపోయినప్పటికీ పాత రేషన్ కార్డులలో నూతనంగా పేర్ల నమోదు ప్రక్రియ తాసిల్దార్ కార్యాలయంలో ప్రారంభమైంది. పాత రేషన్ కార్డులో ఇప్పటివరకు లేని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.

## పూరేడుపల్లిలో నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభం

- లబ్దిదారులకు మంజూరి పత్రాలు పంపిణీ

**మంగపేట, జనవరి26 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం మండలంలోని పూరేడుపల్లి గ్రామంలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) జి.సంపత్ రావు, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీఓ ఎం.మమత, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, పూరేడుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసం సుధారాణి , మండల వ్యవసాయ శాఖ



అధికారి నేదునూరి చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులచే వేయబడిన పిరమిడ్ లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు,తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, రాకేశ్, అనూకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హనుమంత రావు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్పి శభరిష్, ఓఎస్ డి మహేష్ బాబా గీతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల ప్రదర్శనలు....

రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు...



వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఉద్యోగులను వివిధ రంగాల్లో సేవలు అందించినందుకు ఎంపిక చేసి మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, పశువైద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, సివిల్ సప్లయి, విద్యుత్తు, ఆర్టీసీ, హౌసింగ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. ఈ వేడుకల్లో జిల్లా అధికాయ యంత్రాంగం, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్) :** ఆధునిక సమాజంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతని తెలియజేసి ఉద్దేశంతో అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అల్ఫోర్స్ డిగ్రీ, పీజీ కళాశాల మరియు లియో క్లబ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహిందారు.

అల్ఫోర్స్ డిగ్రీ పీజీ కళాశాల కరాస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ రక్తదాన కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టబదులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండే ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ, పీజీ కళాశాల అభ్యుదయానికి ఇది మరో మంచి అడుగని ప్రశంసించారు.. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం వీలు కాదు కాబట్టి ఇలాంటి రక్త నిల్వలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడతాయని అని తెలిపారు. దేశానికి ఏదైనా చేయడం అంటే ఒక్కరికి అయినా రక్త దానం చేయడం అని ఉద్భోదించారు. మహిళలు చేయలేని పని ఏది కూడా లేదు అని దానికి ఉదాహరణ ఈ రోజు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చేస్తున్న ఈ రక్తదానం అని అభినందించారు. వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక యువత ఫ్యాషన్ పేరిట టాటూస్ పచ్చ బొట్ల పేరిట వింత వింతపోకడలతో ప్రవర్తిస్తున్న తీరు రక్తదానం సమయంలో ఎంత ఇబ్బంది పాలు చేస్తుందో వివరించారు. రక్తదానం ప్రాణదానం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ ఆడ, మగ అనే భేదం లేకుండా రక్తదానాన్ని చేయగలగాలి అని సూచనలు చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ముందు ఉంటుందని అలా తమ విద్యార్థులని ప్రోత్సహిస్తు న్నామని తెలిపారు. ఈ శిబిరంలో వాలంటీర్లు, అధ్యాపకులు మరియు కాలనీ వాసులు 50 మంది రక్త దానం చేసినారు. ఈ సందర్భంగా గా యో క్లబ్ సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. రవీందర్రెడ్డి,ప్రిన్సిపాల్, గోలి, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, యన్.ఎస్. ఎస్. ప్రోగ్రామ్ అధికారులు, బి. అనిల్, యెన్, రజిత, అధ్యాపక బృందం, లియో క్లబ్ ప్రతినిధులు, సూర్య నగర్ కాలనీవాసులు, విపార్క్ ఆటో స్టాండ్ యూనియన్ మెంబర్స్ తో పాటు కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగుపడాలంటే గురువుల పాత్ర ఎంత ఉంది

- **ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు బాగుపడాలంటే గురువుల పాత్ర ఎంత ఉందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉందని అన్నారు బ్రతుకు మారుతీనే మెతుకు దొరుకుతుందని అన్నారు గురువులు విద్యను,విజ్ఞానాన్ని మాత్రమే నేర్పుతారని సమాజం పట్ల సమాజంలో ఉండే వ్యవస్థలను పట్ల తల్లిదండ్రులు ఎలా నడుచుకోవాలో నేర్పుతూ పిల్లలకు సమాజ సేవ చేసే విధంగా ప్రోత్సహించాలని దేశం నాకే మిచ్చిందనే కంటే




దేశానికి నేనేమీ ఇవ్వాలి అనే ధోరణిని పిల్లల్లో పెయించాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గోపాలరావుపేట్ ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ మరియు నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ టు విలేజ్ గ్లేజ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు ముఖ్యంగా యూత్ కు ఉద్యోగ అవకాశాలు లేకుండా నిరుద్యోగులు ఉండి పెడదారులు పట్టకుండా ఉండేలా వారికి ఈ క్రీడలు చాలావరకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం శరీరధారుడ్యాలు పేరగడమే కాకుండా యువత పెడదారులు పట్టకుండా క్రీడలవైపు రావడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఆస్కారం ఉంటుందని రాబోయే పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే యువతకు ప్రతి మండలంలో సెల్ఫ్ రిసోర్స్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు పోటీ పరీక్షలకే కావచ్చు మరియు యువతకు ఉపాధి అవకాశాల కోసమే ఈ ఈ రిసోర్స్మెంట్ సెంటర్ల ద్వారా ట్రైనింగ్ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

# దళిత నేతకు దక్కిన అరుదైన గౌరవం

- **మందకృష్ణ మాదిగ త్యాగాన్ని గుర్తించి పద్మశ్రీ ప్రకటించిన కేంద్రం**
- **కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన ఆకినపల్లి శిరీష..**




**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్) :** దళిత సమాజం కోసం దళితుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు దళిత నేత మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం సంతోషంగా ఉందని లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమం నియోజకవర్గం ఇంచార్జ్ ఆకినపల్లి శిరీష అన్నారు. ఆదివారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతి గర్వించదగ్గ విషయమని జమ్మికుంటలో డప్పుల కళా మండలి హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి, బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ కు పద్మ శ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణం ఆమె కొనియాడారు.. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు చేతిన వేసుకొని హైదరాబాద్ కి తరలి రావాలని ఆమె తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పారపు సంపత్ అతిథులుగా డప్పుల కళా మండలి రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రామంచ భరత్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య డప్పు కళామండలి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోయిని సమ్మన్న, రాష్ట్ర నాయకులు మరేపల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాం జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్నసదానందం, హుజురాబాద్ మండల నాయకులు ఎర్ర శ్రీధర్, మోలుగురి శ్రీనివాస్, రాజు, వీణవంక మండల నాయకులు మదునయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: 131 డివిజన్ గణేష్ నగర్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన రోజును సర్వసత్తాక గణతంత్ర దినోత్సవంగా వేడుకలు జరుపుకుంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, నరసింహారెడ్డి, యాదగిరి, లింగం యాదవ్, వెంకటేష్ యాదవ్, భాస్కర్ గౌడ్, మురళి గౌడ్, నరసింహారావు, చంద్రమౌళి, కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి పథకాన్ని అమలు చేస్తాం





**సుల్తానాబాద్, జనవరి 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రారంభించిన 4 నూతన పథకాలను క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆ దివారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తా నాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామాలలో నిర్వహించిన నూతన పథకా ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొ న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,4 నూతన పథకాలకు ప్రభుత్వ మా ర్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి, సదు రు వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రవేశ పెట్టి ఆమోదించుకొని అమలు చేస్తున్నామని అ న్నారు. గ్రామ సభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబి తా పై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారిం చిఅర్హతఉంటేనేఅమలు చేస్తామని,అదే సమయం లో పథకాలు రాలేదని అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాల ను లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అ న్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఎటువంటి పరిమితి లేకుండా రైతు భరోసా పథ కం అమలు అవుతుందని అన్నారు. కాట్నపల్లి గ్రామంలో 650 రైతులకు దాదాపు 50 లక్షల వ రకు రైతులకు సాయం అందుతుందని అన్నారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీలు 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ లను 50 మందు గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భ రోసా అమలు చేస్తున్నామని అన్నారు.కాట్నపల్లి గ్రామాలలో 176 మందికి ఇందిరమ్మఇండ్లమంజూ రు చేస్తున్నా మని, అర్హులకు రేషన్ కార్డులు వస్తా యని,4 పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఎంపిక కాని పక్షంలో ఎటువంటి ఆందోళన చెంద కుండా మండలం ఎంపీడీవోకు దరఖాస్తు చేస్తే మ రొకసారి పరిశీలించి తప్పనిసరిగా పథకం అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడు తూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని,గత పది సం వత్సరాలలో ఒక ఇండ్లు కూడా శివపల్లి గ్రామానికి ఇవ్వలేదని అన్నారు. శివపల్లి గ్రామంలో నేడు 21 3 మందికి ఇండ్లు మంజూరుచేశామనిఅన్నారు.ప్ర జలకు ఇచ్చిన మాట కొంత ఆలస్యమై నప్పటికీ నె రవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ ప్రారం భించిందని అన్నారు.గతంలో పేదలకు పని కల్పిం చేందుకు చట్టబద్ధతనుకల్పిస్తూ ఉపాధి హామీ ప థకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరు పేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేలు సంవత్సరానికి స హాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారం భిస్తున్నామని,శివపల్లి గ్రామంలో 73 కుటుంబాల ను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామ ని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తా నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అదనపు కలెక్టర్

**-పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ**
**-రానున్న రోజుల్లో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి**
**-నగర మేయర్ బంగి అనిల్‌కుమార్**



**గోదావరిఖని జనవరి 26 (నినాదం న్యూస్):** రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి. ఆర్ . అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయి 76 సంవత్సరంలోకి అడుగుపెట్టి దేశంలో పటిష్టంగా అమలవుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు నెరవేర్చే విధంగా దేశాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదివారం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది బాగా పని చేస్తున్నారని మరింత మెరుగైన సేవలు అందించి నగరాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వ చర్ల కృష్ణవేణి , జనగామ కవితా సరోజినీ , నగునూరి సుమలత , ఖాజా సనా , కుమ్మరి శ్రీనివాస్ , బాల రాజ్ కుమార్ , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయలి%శీ%గు, ఇ ఇ రామన్ , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్, కుమార స్వామి సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ పలు విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## విశేష సేవలందిస్తున్న సదాశయ ఫౌండేషన్‌కు సత్కారం



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 26, నినాదం న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో సేవలందించిన స్వచ్ఛంద సంస్థలకు ఈరోజు పెద్దపల్లి జిల్లా, హన్మకొండ జిల్లా కలెక్టర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు.అందులో భాగంగా అవయవ,శరీర,నేత్ర దానాలపై 2008 నుండి 17 సంవత్సరాలుగా విశేష కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ సేవలను గుర్తించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేరుగు భీష్మాచారి బృందానికి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కు మరియు హన్మకొండ జిల్లా కలెక్టర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, పురుషోత్తం, వేణుమాధవ్,పరుశ రాములు,సంపత్ కుమార్ లకు ప్రశంసా పత్రం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, సలహాదారులు తాడూరు కరుణాకర్ (వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు) ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డు అందుకున్న సురేందర్



**సుల్తానాబాద్, జనవరి 26 (నినాదం న్యూస్):** విధి నిర్వహణ లో విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన పల్లెర్ల సురేందర్ కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డు దక్కింది.శ్రీ కొమ్మూరి ఛారి టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాల యంలోని ఎన్టీఆర్ స్టేడియం, హైదరాబాద్ లో నే తాజీ సుభాష్ చంద్రబోస్ పురస్కారాల ప్రదానో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫౌండేషన్ చైర్మన్ డా.కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణా తెలు గు ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డా.పితాని రామకృష తదితరులు పాల్గొన్నారు.సుల్తానాబాద్ మండలం పూసల గ్రామము లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పల్లెర్ల సురేందర్ కి విద్యా రంగంలో చేసి న విశిష్ట సేవలకు గాను వార్డును అందించారు.

# చిన్నారులకు ప్రత్యేక అభినందనలు

**పెద్దపల్లి, జనవరి 26(నినాదం న్యూస్):** సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సాంస్కృతిక సారధి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకులలో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకల్వల నోబల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు, రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు,ఇదే మన భారతం గేయం పై పెద్దపల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు,సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ధ్యేయం





## కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) :** అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ స్టాళ్లను సందర్శించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ మాట్లాడుతూ.. లిమహాలక్ష్మి పథకం.. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1,30,51,682 మహిళలు ఉచిత రవాణా సౌకర్యాలు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. దీంతో మహిళలకు రు. 32,47 కోట్లు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. జిల్లాలో 1,13,075 మంది లబ్ధిదారులకు 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. లివిద్య.. జిల్లాలో 1083 పాఠశాలలో 2538 మంది ఉపాధ్యాయుల ద్వారా 1,26,118 విద్యార్థులు చదువుకుంటున్నారని పేర్కొన్నారు. 739 పాఠశాలలో మౌలిక సౌకర్యాలకు రు. 23,65 కోట్లు కేటాయించగ 480 పాఠశాలాల్లో పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. జిల్లాలో 62 జూనియర్ కళాశాల ద్వారా 13031 విద్యార్థులకు విద్యా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. లివైద్య-ఆరోగ్యశాఖ.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, మూడు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ భవ ఉపకేంద్రాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ద్వారా వైద్య సేవ అందిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా 300 కోట్లతో 650 పడుకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. రు. 3 కోట్లతో మందుల నిలువ గిడ్డంగి నిర్మాణ పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. లిమిషన్ భగీరథ.. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి శుద్ధి చేయబడిన తన నీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. వీటికోసం అంతర్గత పైప్ లైన్, ఇంటింటికి నల్ల కలెక్షన్, ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి.. జిల్లాలోని 7 మున్సిపాలిటీలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సమీకృత మార్కెట్ లు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, చిల్డ్రన్ పార్కులు, మురుగు కాలువలు, ఓపెన్ జిమ్ లు, అంతర్గత రోడ్లు, వీధి దీపాల ఏర్పాట్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పబ్లిక్ టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మంచిర్యాలలో అదునాతన సౌకర్యాలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 26(నినాదం న్యూస్):**
కొమురం భీం జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగజ్ నగర్ పట్టణ కేంద్రం లోని ఫాతిమా కాన్వెంట్ స్కూల్ లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీదండే విఠల్ హాజరైయ్యారు. పాఠశాల యాజమాన్యం సాధారణంగా ఆహ్వానించగా జాతీయ పతాక ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు మరియు విన్యాసాలను తిలకించారు.అలాగే ఆటలపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు.



# సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సంక్షేమ పథకాల జిల్లా ప్రత్యేక అధికారి, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సింగరేణి అతిథిగృహంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో చేపట్టిన చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని అర్హుల నుండి దరఖా స్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు సంవత్సరానికి 12 వేల అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో 20 రోజులు, అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుం దని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 5 లక్షలు ఇంటి నిర్మాణం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. రులఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన టీడిఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదిప్



**సుల్తానాబాద్, జనవరి 26 (నినాదం న్యూస్):**
76వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ అ ధ్యక్షులు బాలుసాని మణిదిప్ జెండాను ఆవిష్క రించారు. అనంతరం బాలుసాని మణిదిప్ మాట్లాడుతూ 1947 లో మనకి స్వాతం త్ర్యం వచ్చిన మనకి ప్రత్యేక రాజ్యాంగం లేదని అనంతరం డా. బి ర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ ద్వారా దా దాపు 2 సంవత్సరాల పాటు కష్టపడి ప్రపంచం లోనే అతి పెద్ద రాజ్యాంగంని రుపోందించి జనవరి 26 న అధికారికంగా మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున మనం గణతంత్ర దినో త్సవం జరుపుకుంటున్నాం అని తెలిపారు.దేశ ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**మంథని టౌన్ జనవరి 26(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్యకర్తలు నూతన ఉత్తేజంతో అంబరాలతో సంబరాలు చేశారు. ఆదివారం మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో బీజేపీ కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం, ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లలకు పండ్లు పంపిణి చేశారు, ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతు సునీల్ రెడ్డి నాయకత్వం లో మంథని ప్రాంతంలో బీజేపీ మరింత బలపడుతుందని, ప్రజ సమస్యలో నిరంతరం అలుపెరుగనిపోరాటం చేస్తున్న సునీల్ రెడ్డికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని అన్నారు, తెలంగాణ ఉద్యమం కోసం ఉన్నత ఉద్యోగం వదిలి,ప్రజ సేవ చేస్తున్న సునిల్ రెడ్డికి ఎల్లప్పుడూ బాసటగా నిలుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులువిరబోయిన రాజేందర్,సబ్బానీ సంతోష్, పూర్ణ చందర్, బండం శ్రీకాంత్, జనగామ ప్రభాకర్, పాగే రంజిత్, రాంశెట్టి మనోజ్,సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, బాగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పోతారవేణి క్రాంతి, పెయ్యాల కుమార్, తోట మధుకర్ , పూసల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోడే నాగుపాము హల్చల్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కర్కపల్లిలో కట్ల దేవయ్య ఇంటి వద్ద ఆదివారం సాయంత్రం కోడే నాగుపాము హల్చల్ చేసింది. ఇంటి ఆవరణలోకి వచ్చి ఇంటిలిపాదిని బెంబేలెత్తించింది. ఆ ఇంటి చుట్టూ ఇరుగుపొరుగు ఇండ్లు దగ్గర లేకపోవడం ఒంటరి ఇల్లు కావడంతో ఆ వృద్ధ దంపతులు భయానికి లోనయ్యారు. సాయంత్రం పూర్తిగా పొద్దుపోయిన తర్వాత కోడె నాగుపాము ఇంటి పరిసరాలలో రావడంతో పామును చూసి భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికుల సహాయంతో భూపాలపల్లి నుండి స్నేక్ క్యాచర్ ను పిలిపించారు. స్నేక్ క్యాచర్ పామును అదుపులోకి తీసుకొని దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. స్నేక్ క్యాచర్ రహీం వచ్చి పామును అదుపు లోకి తీసుకోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## పిఏసిఎస్.వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, జనవరి 26(నినాదం న్యూస్):** మండలంలోని గడియ గౌరారం పిఏసిఎస్ వద్ద 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి , డైరెక్టర్లు ఎస్. రామరాజు , , బి.లక్ష్మయ్య, ఎస్.లక్ష్మమ్మ, ఇ. మల్లేష్, ఆర్. మధు, టి. పాపయ్య, వి.శ్రీను , సి ఇ ఓ. ఎం. రాజ శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్.ముచ్చర్ల యాదగిరి ,మాజీ ఎంపిటిసి సదానందం , మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.జహంగీర్ , ఎండి.రియాజ్ పాష, మాజీ ఉప సర్పంచ్ ఎస్ కె. సలీం పాషా,మాజీ వార్డు సభ్యులు ఎండి.సిద్దక్ బాబా,గోవిందు గిరి,ఎల్లంకి రాధాకిషన్, ఎస్. కృష్ణ గౌడ్ , గోవిందు రవి , తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి వేడుకల కోసం.. పద్మశాలి సంఘం బైక్ ర్యాలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జనవరి26,(నినాదం న్యూస్):
పద్మశాలీలు ఆరాధ్య దైవంగా భావించే మార్కండేయ జయంతి ఫిబ్రవరి 1న జరుపుతారు. వేడుకలు విజయవంతం కోసం ఉప్పల్, చిల్కనగర్, బీరప్పగడ్డ ప్రాంత పద్మశాలి సంఘాలు, కుటుంబాలు ఆదివారం ఉప్పల్ రామాలయం నుండి చిల్కనగర్ మార్కండేయ దేవాలయం వరకు ఈ చైతన్య యాత్రను నిర్వహించారు. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ, యెన్నంరాజేందర్, సామల నాగరాజు, సకినాల ప్రసాద్, బెజ్జం శ్రీనివాస్, బాలచందర్, రేణుకా, చంద్రిక,కదువేరు మహేందర్, ఏడేల్లి నరేష్, గుల్లపాలి నాగరాజు, లోకానాదం, మల్లేష్ ,చంద్రం, కాంగ్రెస్ నాయకులు సల్ల ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**చింతపల్లి, జనవరి 26(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎల్లింకి అశోక్, ఎస్ కె. సలీం పాషా,బాబ్జాని, ఎల్లంకి కృష్ణయ్య, సిద్ది కృష్ణయ్య, ఎండి . సిద్ధిక్ బాబా, బొడ్డు మహేష్, ఎల్లంకి రాధాకృష్ణ, గోవింద రవి, జమ్లా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది రాజ్యాంగ విలువలతో పనిచేయాలి

### మల్కాజిగిరి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జి.రాజు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, (నినాదం న్యూస్):** భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి సర్కిల్ 28 మల్కాజిగిరి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లు ఉరువ శ్రవణ్ కుమార్, మేకల సునీత, మీనా ఉపేందర్‌రెడ్డి స్థానిక నాయకులు, కార్యాలయ అన్నీ విభాగాల సిబ్బంది వేడుకలలో పాల్గొనినారు. డిప్యూటీ కమిషనర్ రాజు చేతుల మీదగా జాతీయ పతాక ఆవిష్కరణ చేయటం జరిగింది. ముఖ్య అతిధులకు కార్యాలయ సిబ్బంది గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారిశుధ్య విభాగం యందు ఉత్తమ సేవలు అందించిన శానిటరీ జవాన్స్, ఎస్ఎఫ్ఏ, కార్మికులకు ప్రశంసా పత్రాలు, సన్మాన కార్యక్రమం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చేయటం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరిలో పారిశుధ్యం మెరుగైన సేవలు అందించిన శానిటరీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. మల్కాజిగిరి యందు పారిశుధ్యం ఎంతగానో మెరుగైందినీ ఇంకా మెరుగు పరచవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. అందుకు తనవంతు కృషి కూడా చేస్తానని ప్రతి కాలనీ వారు ప్రజలు తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ వరకు అందించినప్పుడు మాత్రమే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యపడుతుందని అందుకు మల్కాజిగిరి వాసులు సహకరించాలని ఈ సందర్బంగా ఆయన కోరారు. కార్యక్రమంలో జి.రాజు మాట్లాడుతూ సిబ్బంది భాధ్యతాయుతంగా ప్రభుత్వ పథకాలను త్వరిత గతిన అమలు చేయడం ప్రధాన భూమిక ద్వారా ప్రజలకు సేవ సహకారం చేసిన వారం అవుతామని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న స్వాతంత్రానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. ఈ వేడుకలలో మహేష్ కుమార్, లౌక్య డీఈఈ లు, డాక్టర్ కే మంజుల ఉప వైద్యాధికారి శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అజయ్, దయానంద్, నరసింహారెడ్డి ఏఎంసీలు సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాల మంజూరు నిరంతర ప్రక్రియ



**నూతనకల్ జనవరి 26నినాదం న్యూస్ :** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రారంభించి అర్హులైన పేదలకు అర్హత పత్రాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదివారం మండల పరిధిలోని బక్క హేమ్లతండ లో ఇచ్చారు. మాట్లాడుతూ గిరిజనులతో సంబోధిస్తూ బిహ రాం రాం (నమస్కారం) తెలియపరుస్తూ గత ప్రభుత్వంలో పదేండ్ల పాటు కొత్త రేషన్ కార్డులే మంజూరు కాలేదని.. మీ తండాల్లో రావడం మీ దగ్గరికే సంక్షేమ పథకాల పత్రాలు ఇవ్వడం ఆనందకరమన్నారు. అన్ని వర్గాల కోసం ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, ప్రత్యేక అధికారి బాలునాయక్, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఏపీవో శ్రీరాములు, సజ్జన్ నాయక్, కృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ ,జనవరి 26( నినాదం న్యూస్):** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ స్వామి రెడ్డి ప్రమీల మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం ముగుస్తున్నదని తెలిపారు. ఎవరినైనా బాధించి ఉంటే క్షమించాలి అని కోరారు. మున్సిపల్ అధికారులలో వీరయ్య, యాదగిరి లు ఎల్లప్పుడు సహకరించారని కొనియాడారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ అధికారులకు సిబ్బందికి మిఠాయి పంచారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు, సబ్బులు నూనే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ,మున్సిపల్ సిబ్బంది ,కార్మికులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్ జనవరి 26(నినాదం న్యూస్ )** మున్సిపల్ పరిధిలోని లక్కారం నందుగల వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరై ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
ఇంటి నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, గౌరవ అధ్యక్షులు కానుగు బాలరాజు, గుండెబోయిన ఆంజనేయులు, బద్రి గాలయ్య, చుక్క యాదయ్య, ఎర్ర లింగస్వామి వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘ లక్కారం అధ్యక్షులు లందగిరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, కోశాధికారి రేఖ మల్లయ్య, కడుపు ముత్తయ్య,కానుగు జంగయ్య, అంబటి రాములు, కడుపు లింగస్వామి,పెద్దిరెడ్డి వెంకటేశం,బద్రి మల్లయ్య, దేశెట్ల వెంకటేశం, గొడుగు లక్ష్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**భీమదేవరపల్లి జనవరి 26 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మండల వ్యాప్తంగా ఆదివారం రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేయాగా, వంగర పోలీస్ స్టేషన్లో ఎస్సై దివ్య జెండా ఎగరవేశారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ సునీత రాణి, ఐకెపి స్త్రీ శక్తి భవనంలో ఏపీఎం దేవనంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, పాఠశాలలో టీచర్లు, గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**చౌటుప్పల్ జనవరి 26(నినాదం న్యూస్ )** మండలంలోని పీపల్ పహడ్ గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ తూర్పునూరు నరసింహ గౌడ్, డైరెక్టర్లు సిలివేరు మల్లయ్య,ఎర్ర వినోద్ కుమార్,ఫకీరు,మంజుల, అంజిరెడ్డి,గుండబోయిన శ్రీశైలం, అభివృద్ధి కమిటీ సభ్యులు రోషణ గారి మల్లేష్ దోసపాటి అశోక్ గౌడ్ చిరిక రంగారెడ్డి రాఘవేంద్ర సహదేవ్ యాదవ్ అశ్విన్ కుమార్ కొండ యాదగిరి బాలకృష్ణ వల్లపు నరసింహ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గండూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 26 ( నినాదం న్యూస్)** 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని గండూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ జాతీయ జెండా ను ఆదివారం ఎగురవేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిన రోజునే యావత్ జాతి జనవరి 26న గణతంత్ర దినోత్సవం ను నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు. అనంతరం ఆయన జన్మదినాన్ని 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గండూరి బ్రదర్స్ సకుటుంబ వస్త్ర దుకాణంలో కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కాసర బాధ రోడ్ లోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో మూగ, చెవిటి విద్యార్థి, విద్యార్థినులకు, దురాజ్ పల్లి లోని వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ మొరిశెట్టి కోటేశ్వరరావు, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, కర్నాటి సురేందర్, ఎలగందుల సుదర్శన్, సింగిరికొండ ప్రదీప్, అనంతుల రాజేశ్వర్, బొమ్మగాని సైదులు, గుంటి మధుసూదన్, గండూరి సుధీర్, బచ్చు శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్, మురారి శెట్టి జనార్ధన్, చిలుకూరి గోవర్ధన్, గండూరి శంకర్ సతీమణి గండూరి పద్మ, తనయుడు ప్రభాకర్,మనుమడు మాన్విత్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార్ వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్)** కిసాన్ పరివార్ వ్యవసాయ క్షేత్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.. కిసాన్ పరివార్ కోఆర్డినేటర్ హరిబాబు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడారు..గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరి ఇంట్లో పండుగల జరుపుకుంటున్నారని,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రతత్వం కలిగి ఉన్నప్పుడే ప్రజలు స్వేచ్ఛగా జీవించగలరని అన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను నియమ నిబంధనలను ప్రతిరోజు పాటిస్తే రాజ్యాంగంలో కల్పించిన హక్కులను పొందవచ్చు అన్నారు.ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను త్యాగం చేశారని,ఆ త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. కిసాన్ పరివార్ సేవా సంస్థ అధినేత యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్ మహబూబాద్ జిల్లా ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు విష్ణు నాయక్,శివవర్మ,కారంపూడి వెంకటేశ్వర్లు,వెంకన్న,శంకర్ నాయక్,రవి,ఇంకా సోములు తదితరులు పాల్గొన్నారు..

## 44 వ వార్డులో గణతంత్ర వేడుకలు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 26 (నినాదం న్యూస్) 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 44 వ వార్డులో మాజీ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వార్డు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పరుచూరి శ్రీనివాసరావు మెమోరియల్ కళావేదిక ప్రారంభం



**మంగపేట, జనవరి 26 ( నినాదం న్యూస్ ):** మండలంలోని రాజుపేటకు చెందిన దివంగత పరుచూరి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం పరుచూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రాజుపేట జడ్పీ పాఠశాలలో నిర్మించిన పరుచూరి శ్రీనివాసరావు మెమోరియల్ కళావేదిక ( స్టేజీ )ని ఆదివారం ప్రారంభించారు. రాజపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ఆధ్వర్యంలో రాజపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా రాజుపేట గ్రామంలో 75 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. రాజపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు బానోతు బాలాజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో రాజుపేటకు చెందిన దివంగత పరుచూరి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం పరుచూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రాజుపేట జడ్పీ పాఠశాలలో రెండు లక్షల రూపాయలతో నిర్మించిన పరుచూరి శ్రీనివాసరావు మెమోరియల్ కళావేదిక (స్టేజీ)ని పరుచూరి శ్రీనివాసరావు సతీమణి శ్రీమతి శివాని, కుమార్తెలు సాహితీ, సంస్కృతి, అల్లుడు చైతన్య ప్రసాద్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. రాజుపేట జడ్పీ పాఠశాలలో కళావేదిక ( స్టేజీ )ని నిర్మించిన పరుచూరి కుటుంబానికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపేట జడ్పీ పాఠశాలలో 22 సంవత్సరాలు సర్వీస్ చేసిన మాజీ ఉపాధ్యాయురాలు ఎన్.జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఎర్రం సుమతి మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు మద్దెల నాగమణి, డీ.ప్రవీణ్, కుమార్, గడ్డం శ్రీనివాస్ , కారం గణేష్, గుండారపు శ్రీనివాస్, భూక్య మహాదేవి , దాట్ల పద్మ, సిహెచ్. రామారావు , శ్రీనివాస్, పోషన్న, రాజన్న, అనుము పావని, వి.రాజ్యలక్ష్మి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగర జమున, వీరనారాయణ, రాసమల్ల సురేందర్, టి.ప్రమీల, పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఎమ్మార్వోగా హిమబిందు...



**కోదాడ/అనంతగిరి, జనవరి 26 (నినాదం న్యూస్):** 77వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను అనంతగిరి మండలంలోని రెవెన్యూ శాఖ నుండి తహశీల్దార్ హిమ బిందు, ఉత్తమ ఎమ్మార్వో గా సోమవారం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో హిమబిందు మాట్లాడుతూ... మండల అభివృద్ధిలో సేవలను అందించేందుకు ప్రజలు, అధికారులు సహకారంతోనే ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**మంగపేట, జనవరి 26 ( నినాదం న్యూస్ )** : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన మంగపేట తో పాటు కమలాపురంలో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య, కమలాపురంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, నాయకులు మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, అయూబ్, యూనిస్, గుడివాడ శ్రీహరి, అచ్చె సత్యనారాయణ, అఫ్జల్, తుక్కాని శ్రీనివాస్, పబ్బోజు సత్యనారాయణ, ఆకుల ప్రభాకర్, గంగుల శ్రీను, గోస్కుల చంద్రమౌళి, గోస్కుల లక్ష్మి, అనురాధ, పగడాల వెంకట రెడ్డి, గోమాసు చందర్ రావు, చల్లగురుగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవో గా సుష్మ..



**కోదాడ/అనంతగిరి, జనవరి 26 (నినాదం న్యూస్):** ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అనంతగిరి మండల ఎంపీడీవో సుష్మ కు ఉత్తమ సేవ పురస్కారం వరించింది. ఆదివారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ , చేతులమీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు.మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి అనతి కాలంలోనే మంచి అధికారిగా గుర్తింపు పొందారు. సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారని, ఇందులో భాగంగానే అవార్డును అందజేసినట్లు తెలిపారు. సుష్మకి అవార్డు రావడం పట్ల మండలంలోని ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక సేవలో ముందుంటాం....

### పెరిక హాస్టల్ అధ్యక్షులు డా హసానబాద రాజేష్



**కోదాడ, జనవరి 26 (నినాదం న్యూస్):** పెరిక కులస్తులతో పాటు వెనుక బడిన వర్గాలకు విద్యా, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పెరిక హాస్టల్ అధ్యక్షులు డా .హసానబాద రాజేష్ తెలిపారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పెరిక హాస్టల్ ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెరిక కుల పెద్దలు 40 సంవత్సరాల క్రితం ఉన్నత లక్ష్యాలతో పెరిక హాస్టల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని, వారి స్ఫూర్తితో కోదాడ ప్రాంతంలో పెరిక కులస్తులతో పాటు ఇతర చైతన్యవంతమైన విద్యార్థులకు విద్య, విజ్ఞానం, ఉపాధి అవకాశాలకు కావాల్సిన శిక్షణ తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక హాస్టల్ గౌరవ అధ్యక్షులు పాయిని కోటేశ్వరరావు, ఫౌండర్ మెంబర్ బుడిగం లక్ష్మీనారాయణ, కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పెరిక హాస్టల్ ట్రెజరర్ గుండు అనురాధ మధు , కందుల లింగయ్య, రామినేని సత్యనారాయణ, దొంగరి శ్రీనివాస్, తిపరిశెట్టి శ్రీనివాస్, పాయిలి వెంకటనారాయణ, నిగిదాల వీరయ్య, మైలరీశెట్టి రమేష్, కొక్కు లక్ష్మీనారాయణ జూకురి అంజయ్య, మాజీ జడ్పిటిసి పుల్లూరు అచ్చయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, తోగరు రమేష్ అంకతి అప్పయ్య, చిత్తలూరి సత్యనారాయణ, పాయిలి జయరామయ్య కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోట మధు, తీపిరి శెట్టి సుశీల రాజు, ముత్తినేని కోటేశ్వరరావు, తునం కృష్ణ, బుడిగం నరేష్, బుడిగం రాజేష్, బాదే రామ లింగయ్య, బుద్దే వంశీకృష్ణ, పత్తిపాక జనార్ధన్, బరపటి కోటేశ్వరరావు, బచ్చు శ్రీనివాస్, కొనకంచి వెంకటేశ్వర్లు, పత్తిపాక కృష్ణ వనం నాగేశ్వరరావు, కొనకంచి ప్రభాకర్, కిరణ్, కిషోర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది

### ప్రెస్ క్లబ్ లో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు.. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్ ):** గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని, రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, రాజ్యాంగం ద్వారానే హక్కులు విధులు ప్రతి ఒక్కరం పొందుతున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరీ శేఖర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరీ శేఖర్, కోశాధికారి సందీప్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం తో పాటు స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఎందరో త్యాగధనుల వల్ల స్వాతంత్ర్యం సిద్ధిస్తే, జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ మన హక్కులు పొందుతున్నామ న్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు ఉన్న శాంతియుతంగా కలసి మెలసి ఉంటున్నామని, గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసిందన్నారు. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక రోజున భారతీయులమైన మనమందరం గర్వించాల్సిన విషయం అన్నారు.76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన క్రికెట్, క్యారం, షటిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఐశ్వర్యం హోమ్స్ మధు చేతుల మీదుగా అందించారు. క్యారంలో కర్క రమేష్ (ప్రజా పక్షం), రాజు (నవ తెలంగాణ), ద్వితీయ బహుమతి సుభాష్ మనం–అంజనేయులు, షటిల్ లో శ్రీకాంత్ సిరిగాద ప్రసాద్, చేస్ లో శ్రీకాంత్ టి న్యూస్, క్రికెట్ ఇందూరు 11 జట్టులకు మొదటి బహుమతులు అందజేశారు. అనంతరం ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి, అర్గనైజర్లకు బహుమతులు అందజేశారు.బహుమతులు అందించిన ఐశ్వర్యం హోమ్స్ మధును ప్రెస్ క్లబ్ తరుపున సన్మానించారు. కార్యక్రమంలో నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహానుభావుల త్యాగాలు మరువలేనివి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్ )** మరిపెడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి.మొదట సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన త్యాగం, కృషితో భారతదేశం స్వాతంత్ర్య, గణతంత్ర దేశముగా ఏర్పడిందని వజ్రోత్సవ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి దేశభక్తుల స్ఫూర్తిని అందుకొని దేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకురావాలని కోరారు.తదుపరి క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు కీర్తిశేషులు నరేష్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు అవినాష్ రెడ్డి మరియు స్నేహ యువ కేంద్రం తరపున విజేతలకు 15వేల రూపాయల విలువైన బహుమతులు ప్రధానం చేశారు.మాజీ సర్పంచ్ రాంలాల్ విద్యార్థినీ విద్యార్థులకు 5000 రూపాయల మిఠాయి,బూంది పంపకం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్,స్నేహ యువ కేంద్రం బాధ్యులు జి. అంబరీష,మాజీ ఎంపీటీసీ,ఎం. అశోక్ కుమార్,జి. వెంకన్న, బీ.రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రవికాంత్,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల,శ్రీశైలం,నెహ్రూ,స్వప్న,ప్రకాష్, శౌరి,రమేష్ రెడ్డి,లెనిన్,ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం, సురేష్,బాబురావు,అనిత, రాజకుమారి,మంజుశ్రీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్ )** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరం లోని 54 వ డివిజన్ 25 వ డివిజన్ లలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ జెండా ఎత్తి వందన సమర్పించడం జరిగింది ముందుగా 54 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందుగా జండా వేత్తడం 25 డివిజన్ లో 9గంటలకు జెండా ఎగురావేయడం అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలు అయినా రోజు బాబ సాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలు మరువదు దేశంలో అందరు ఒకేలా ఉండాలని కులాలు మతాలకు ప్రధాన్యం ఇవ్వకుండా రాజ్యాంగం లో రూపొందించడం మనకు ఎంతో గర్వకారణం రాజ్యాంగం ప్రకారం పెద్ద పెద్ద పదవులు అంభవిస్తున్న దేశ ద్రోహులు మతాల మధ్య చిచ్చు పెట్టి హిందూ ముస్లిం అంటూ దేశాన్ని అతుల కూతుళం చేస్తు అంబేద్కర్ గారిని వారు రూపొందించిన రాజ్యాంగానికి వెతిరేకిస్తున్న నాయకులారా ఇకనైన మారండి అంబేద్కర్ విగ్రహం ముందుకి వెల్లి క్షేమపన కోరండి అని అన్నారు. ఈ రెండు డివిజన్ లా నాయకులు పెద్దలు అబ్దుల్ ఖదీర్ గౌస్ పాషా ఆంజద్ సాబ్ అసిఫ్ షాను. ధికొండా శేఖర్ నేహాల్ అహ్మద్ ఎండీ చాంద్ అజీం ఎండీ గౌస్ శ్రీను రవి కుమార్ అక్బర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాల అమలు సంబరాలు: అర్బన్ బ్యాంక్ చైర్మన్ విలాస్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్ )** టీపీసీసీ ఆదేశాల మేరకు స్థానిక భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి స్వీట్ల పంపకం చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయడం ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ,ఇండ్ల పథకాలను ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఈ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్ కుమార్, కర్ణ సత్య ప్రసన్న రెడ్డి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ముఖ భాస్కర్ , సతీష్, మార్కరాజు విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు పడి శెట్టి భూమయ్య,మూల జైపాల్, దన్ను సింగ్, వంగాల విద్యాసాగర్, రవీందర్ గౌడ్,, బత్తిని చంద్రయ్య గౌడ్ చకినాల మహేష్ ,జ్యోతి రెడ్డి మల్లికార్జున శైలజ, జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన

## ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్ ):** .76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టిఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్రం అంటే ప్రజలే ప్రభుత్వమని ప్రభుత్వమే ప్రజలని ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగమని 76 సంవత్సరాల నుండి ఘనమైన చరిత్ర ఉన్న రాజ్యాంగాన్ని ఎంతో దూరదృష్టి తో రచించిన ముసాయిదా కమిటీ చైర్మన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఈరోజు స్మరిస్తూ వారికి తెలంగాణ ఎన్జీవోల సంఘం పక్షాన ఘనంగా నివాళులర్పిస్తూ జేజేలు పలికారు చిన్న పెద్ద బడుగు బలహీన వర్గాలకు అందరికీ సమన్యాయం చేస్తూ ప్రతి భారతదేశ పౌరుడికి వాక్ స్వతంత్రం కల్పిస్తూ ఉన్నటువంటి రాజ్యాంగాన్ని నిర్మించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు మరియు నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి సంఘం లక్ష్మణరావు అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి టీజీవో అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ కేంద్ర సంఘం నాయకులు నాగల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీంధర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు తిమ్మాపూర్ అధ్యక్ష కార్యదర్శులు పోలు కిషన్ నాగరాజు రూరల్ అధ్యక్షుకార్యదర్శులు వాస్తవిక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఇరుమళ్ళ శారద సబితా శైలజ రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి విజయ్ కుమార్ మల్కా రాజేశ్వరరావు కోండయ్య రామస్వామి శంకర్ అజ్గర్ జలాలుద్దిన్ అక్బర్ కేశవ రెడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన టీడీపీ పార్టీ

**ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన వంచ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్, ఆడ్ హాక్ కమిటీ, టీడీపీ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం**



**కరీంనగర్, జనవరి 26(నినాదం న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు, ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యాంగ భారత దేశం వర్ధిల్లాలని, రాజ్యాంగ పటిష్ట అమలుకు ప్రతి ఒక్క భారత పౌరుడు కృషి చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జిలు, రాష్ట్ర పార్టీ మాజీ కమిటీ సభ్యులు, పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యులు, పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ మాజీ సభ్యులు, మండల కమిటీ మాజీ సభ్యులు,రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, నగర, పట్టణ, గ్రామ, డివిజన్ స్థాయి నాయకులు పార్టీ శ్రేణులు కార్యక్రంలో పాల్గొని విజయవంతం చేయడ మైనది.ఈ కార్యక్రమంలో వంచ శ్రీనివాస్ రెడ్డి, కళ్యాడపు ఆగయ్య, దామెర సత్యం, సంద బోయిన రాజేశం, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినీత్, రోడ్డ శ్రీనివాస్, రోడ్డ శ్రీధర్, లొంక భాస్కర్ శర్మ, ఇట్ల మల్లేశం, ఎండి యూసఫ్, తాటికొండ శేఖర్, పెరమండ్ల సతీష్ గౌడ్,సాయిల్ల రాజ మల్లయ్య, ఆకుల కాంతయ్య, నరేందర్ దత్తు, జోగేందర్ సింగ్, బుర్ర రామచంద్రయ్య, భోగ సీతయ్య, మేకల రాయమల్లు, వేముల రాజేశం, బురిగే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో గణతంత్ర వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.శివ ప్రసాద్ జాతీయ జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బీ.వీ.నాగమోహన్, వైస్ ప్రిన్సిపాల్ డా.జలగం తిరుపతి రావు, ఏఓ మదుసూదన్, సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజు, గంగాధర్, సిబ్బంది గోవింద్, సాయిబాబా, రవిచంద్ర, గాయత్రి, జ్యోతి, రంజిత్ పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం

**పంచాయతీ కార్యదర్శి ఆవిష్కరించంగా కిందపడిన జాతీయ జెండా**



**జమ్మికుంట జనవరి 26 (నినాదం న్యూస్):** సైదాపూర్ మండలంలోని సోమరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఉసకోయిల రాజీవ్ జాతీయ జెండా ఆవిష్కరించే క్రమంలో దారం తెగి కింద పడిపోయి నది జాతీయ జెండాకు అవమానం జరిగింది. ఈ విషయాన్ని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ జెండాను సరిచేసే ప్రయత్నం చేయకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శి జాతీయ జెండాకు అవమానం కల్గిస్తే సామాన్యులు పరిస్థితేమిటని వెంటనే జాతీయజెండా అవమానపరిచిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భారత దేశానికి ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగాలతో సంపాదించుకున్న స్వాతంత్ర చిహ్నాన్ని విద్యా వంతులైన ఉండి కింద పడేసి ఆవిష్కరించడం విమర్శకు కారణమైంది. బాధ్యత గల విద్యావంతులు జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం వహించడం భారత దేశానికే అవమానమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పైలట్ ప్రాజెక్ట్ ఎంపికైన గ్రామాలు ఇవే...

**.కోదాడ, జనవరి 26 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాలలో 5 గ్రామాలు పైలెట్ ప్రాజెక్టు గ్రామాలు గా ఎంపికయ్యాయి. కోదాడ మండలంలో గుడిబండ గ్రామం ఎంపిక గాక నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి రైతు భరోసాకు 1099, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 132 , నూతన రేషన్ కార్డులు 164, ఇందిరమ్మ ఇండ్లు 269 లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతగిరి మండలం నుండి లక్కవరం గ్రామం ఎంపిక కాగా రైతు భరోసా 312 ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 97, నూతన రేషన్ కార్డులు 140, ఇందిరమ్మ ఇండ్లు 165, చిలుకూరు మండలం నుండి ఆర్లగూడెం గ్రామం ఎంపిక కాగా రైతు భరోసా 243, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 110, నూతన రేషన్ కార్డులు 89, ఇందిరమ్మ ఇండ్లు 260, మునగాల మండలం నుండి తాడువాయి గ్రామం ఎంపిక కాగా రైతు భరోసా 1092, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 109 ,నూతన రేషన్ కార్డులు 243 ఇందిరమ్మ ఇండ్లు 121, నడిగూడెం మండలంలో కాగిత రామచంద్రపురం ఎంపిక కాగా రైతు భరోసా కు 563 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 125 నూతన రేషన్ కార్డులు 160 ఇందిరమ్మ ఇండ్లు 400 గ్రామాల నుండి ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసైడింగ్ కాపీలను అధికారులు ఆయా మండలాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, వివిధ మండల తాసిల్దారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఏ అధ్యక్షుడి గా రహమాన్ భారి విజయం

**-భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు.**

**ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తా.**

**టిపిటిఎల్ఏ నూతనఅధ్యక్షుడు రహమాన్**



**జమ్మికుంట, జనవరి,26(నినాదం న్యూస్)** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్( టిపిటిఎల్ఏ ) అధ్యక్షునిగా ఆదివారం జమ్మికుంట లోటస్ పాండ్ స్కూల్లో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా మొత్తం ఓట్లు 479కి కాను 433 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా ఇందులో రహమాన్ కి 233 ఓట్లు, స్వర్ణలత కి 102 ఓట్లు, జగన్ కి 85 ఓట్లు వచ్చాయి. మొహమ్మద్ రహమాన్ తమ సమీప అభ్యర్థి పైన 131 ఓట్ల మెజారిటీతో గెలుపొం దాడు. ఈ ఎలక్షన్ కి ఎన్నికల అధికారి గా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ,కొండ విజయ్, చుక్క భాస్కర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింత రాజేందర్, మేకల శ్రీనివాస్ యాదవ్‌లు వ్యవహా రించారు. ఎన్నికల్లో జమ్మికుంట పరిసర ప్రాం తాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు లెక్చరర్ అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన రహమాన్ ని కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కార్మిక సంఘ నాయకుడు సామ్రాజ్యం లు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించిన నా టిపిటిఎల్ఏ కుటుం బ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న, ఎన్నికల్లో నేను మీకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేర్చి సంఘ అభివృద్ధి కోసం సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని, నన్ను గెలిపించిన మిత్రులు శ్రేయోభిలాషులకు రహమాన్ కృతజ్ఞతలు తెలిపాడు.

# సంధిబంధం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఆళ్లపల్లి జనవరి 26 నినాదం న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని ఎంపీపీఎస్ సంది బంధం పాఠశాలలో హెచ్ఎం బానోత్ భోజ్య జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో జనవరి 26,1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకొవాసిన అతిముఖ్యమైన రోజు అని దాదాపు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటి వరకూ మనదేశ పరిపాలన విధానం పూర్తిగా బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది... వారి నుంచి వెళ్ళగొట్టిన మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యంగాన్ని తయా రుచేసుకోవలసి వచ్చింది అలా 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలు జరిపారు ఆనాటి నుంచి భారతదేశము సర్వసత్తక, సామ్యవాద,లౌకిక, ప్రజా స్వామ్య గణతంత్ర "రాజ్యంగా అవతరించబడింది... అని వారు పేర్కొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్ లో జరిపినా (కబ్బడి, పరుగుపందెం, ఇన్ అవుట్, తాడు ఆట,లాంగ్ జంప్,మ్యూజికల్ చైర్ తదితర పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు..తదనతరం, స్వీట్స్, మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ రవి, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, (డ్వాక్రా మహిళలు )గ్రామ పెద్దలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాకవి పోతన కాలనీలో గణతంత్ర వేడుకలు



8ఇంక్లైన్ కాలనీ, జనవరి 26,నినాదం న్యూస్.) : మహాకవి పోతన కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 76 గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.సభాధ్యక్షులు అడకపురం చంద్రమౌళి సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ఆసంపెల్లి వాసు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు విశిష్ట అతిథి చొప్పదండి దుర్గాప్రసాద్, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాయకులు దశరథం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్ జి 2 ఏరియా అంబేద్కర్ సంఘం నాయకులు కనకయ్య, నాయకులంతా కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అసెంబ్లీ వాసు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు, అసంపల్లి వాసు మాట్లాడుతూ ఈ స్థాయికి ఎదిగానంటే దానికి స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నాడు. అందుకోసం అహర్నిశలు కృషి చేస్తానని ప్రజల పక్షాన నిలబడి పీడిత తాడిత ప్రజల కోసం ప్రతి సమస్య ఎదురించి పోరాడే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండాలని తెలిపారు, వారి తల్లి పేరు మీద అసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ గా వాసు, సింగరేణి స్కూల్లో పదవ తరగతి క్లాస్ లో పాస్ అయినటువంటి విద్యార్థులకు నలుగురికి సన్మానం చేసి వారికి పుస్తకాలను మనిషికి ?1000 నగదు ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది, అదేవిధంగా పారిశుద్ధ కార్మికులకు రెండు గిన్నెల టిఫిన్ బాక్సు 50 మందికి ఇవ్వడం జరిగింది, ఆసంపల్లి వాసు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు పెద్దపల్లి కరీంనగర్ జిల్లాలో 100 విగ్రహాలను నేను డొనేషన్ చేస్తాను, ఎవరైనా విగ్రహాన్ని పెట్టుకునే వాళ్ళు ఉంటే ముందుకు రావాలని తెలిపారు, దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు ఓటు హక్కుతో పాటు స్వేచ్ఛ స్వతంత్ర లభించాయని, దళితులు ఈరోజు ఎదిగారంటే భారత రాజ్యాంగమే కారణమన్నాడు. గౌరవ ముఖ్య నాయకులు అందరూ మాట్లాడుతూ రిపబ్లిక్ డే దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ కళాకారులచే సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పోతన కాలనీ అసోసియేషన్ నాయకులు బొత్స శంకర్, బైరం సదానందం, శ్రీనివాస ప్రసాద్, మోలుగురి సురేష్, అడకాపురం భరత్, ఆవునూరు దేవా, స్వామి ఏఈ, పోతన కాలనీ మహిళలు కార్మికులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## పైలట్ ప్రాజెక్ట్‌కు ఎంపికైన లక్కవరం గ్రామం?

కోదాడ/అనంతగిరి ,జనవరి 25 (నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ప్రకటించి వారికి పథకాలను వర్తింపచేయ నుంది. ఈనెల 21 నుండి 24 వరకు అనంతగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతోపాటు, లిస్టులో పేరు రాని వారి సైతం మరలా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రభుత్వం ప్రకటించినట్లుగా గణతంత్ర దినోత్సవం రోజున నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ప్రకటించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ ఎంపిక చేసిన గ్రామంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు శనివారం సాయంత్రం సర్వే చేశారు. పైలట్ ప్రాజెక్టు గ్రామం విజయవంతమైన అనంతరం అన్ని గ్రామాలకు అర్హులను ఎంపిక చేసి పథకాలను అందించనున్నారు. అనంతగిరి మండలంలో పైలట్ ప్రాజెక్టు గ్రామంలో లక్కవరం ఎంపికైనట్ల సమాచారం.

# పెరుమాళ్ళ శ్రీనివాసులకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**డోర్నకల్ /మరిపెడ జనవరి 26(నినాదం న్యూస్)** మరిపెడ సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాలలో లెక్కలు మాస్టారుగా పనిచేయుచున్న పెరుమాళ్ళ శ్రీనివాసులు సేవలను గుర్తించి సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఐఏఎస్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించడం జరిగినది.గత ఐదు సంవత్సరాల నుండి మరిపెడ పాఠశాల యందు ఉపాధ్యాయుడిగా, గతంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారు.తన లెక్కల సబ్జెక్ట్ నందు ఉత్తమ ఫలితాలు గత ఐదు సంవత్సరాల నుండి సాధించడం జరిగినది..తను వచ్చిన దగ్గర నుండి విద్యార్థులు మునుపెన్నడూ లేని విధంగా 100% ఫలితాలు సాధించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే శ్రేష్ట ప్రవేశ పరీక్షలో ప్రతి సంవత్సరం ముగ్గురు నుండి అయిదుగురు విద్యార్థులు సెలెక్ట్ కావడం జరుగుతుంది. సాంఘిక సంక్షేమం గురుకులాలు నిర్వహించే సి ఓ ఈ కాలేజీలలో ప్రతి సంవత్సరం తన విద్యార్థులు సిఓఈ కాలేజీలలో ప్రవేశం పొందడం జరుగుతుంది.సామాజిక కార్యక్రమాలలో కూడా ముందుంటారు.ఇందుకుగాను తనకు ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ఇవ్వడం జరిగినది.. పెరుమాళ్ళ శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనందుకు కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్ మరియు వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,సిబ్బంది అందరూ అభినందించడం జరిగినది...

గతంలో..

అదేవిధంగా ప్రిన్సిపల్ గా ఉంటూ మహబూబాద్ జిల్లా నుండి ఎన్నో గ్రామాలు తిరిగి స్టడీ సెంటర్స్ ను నెలకొల్పడం గురుకులాలలో ప్రవేశాల కొరకు విపరీతమైన ప్రచారాన్ని చేసి మెరుగైన విద్యార్థులకు అడ్మిషన్ వచ్చేలాగా కోచింగ్ ఇవ్వడం జరిగినది.రూరల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్స్ పెంచడం కొరకు స్టడీ సెంటర్స్ ను నేలకొల్పడం విద్యార్థులకు చాలా ఉపయోగపడ్డది..... కరోనా సమయంలో విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి బోధనా తరగతులు చెప్పడం, తాను ప్రిన్సిపల్ గా ఉన్నప్పుడు ఐఐటి జేఈఈ కాలేజీలలో మరియు సెంట్రల్ యూనివర్సిటీ ఢిల్లీ నందు వివిధ కోర్సులలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అప్పటి కలెక్టర్ గౌతం సహకారం మేరకు తన కళాశాల విద్యార్థులకు లాప్ టాప్ లు పంపిణీ చేయడం జరిగినది.పాఠశాల యందు విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రులతో అదే విధంగా సమాజంలో ఉన్న దాతల సహకారంతో పాఠశాలలో మంచి సౌకర్యాలు నెలకొల్పడం,దాతల సహకారంతో విద్యార్థుల కొరకు జిమ్ ఏర్పరచడం జరిగినది...అప్పటి కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఇతను ప్రిన్సిపల్ గా ఇచ్చిన సేవలకు మెచ్చి 2020 సంవత్సరంలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగినది....

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఏఓ చేరాలు



**మంగపేట, జనవరి 26 ( నినాదం న్యూస్ )** : గణతంత్ర దినోత్సవంను పురష్కరించుకుని అందచేసే ఉత్తమ ఉద్యోగి అవార్డుకు మంగపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) చేతుల మీదుగా నేదునూరి చేరాలు ఈ అవార్డును అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న నేదునూరి చేరాలుకు ఏఈఓలు , నాయకులు, రైతులు అభినందనలు తెలిపారు.







## రెపరెపలాడిన జాతీయ జెండా.

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 25, (నినాదం న్యూస్)** గణతంత్ర దినోత్సవం ఆదివారం జిల్లాలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు సామాజిక భవనాలు, ప్రధాన కూడళ్లు వాడవాడలో జరిగిన వేడుకల్లో వివిధ విభాగాల అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలం ర్యాలీ గడ్ పూర్ గ్రామంలో 4 సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పథకాల పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో అనేక కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి అమలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు సంవత్సరానికి 12 వేల అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో 20 రోజులు, అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని ఉండి, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన వారికి ఖచ్చితంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## సంతోష్ నగర్‌లో జెండా ఆవిష్కరణ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 26,నినాదం న్యూస్)** 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 8వ కాలనీ 17 డివిజన్ సంతోష్ నగర్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీ ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రజలకు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముకిరి రాజు, శశి,కుమార్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**గోదావరిఖని జనవరి 26 (నినాదం న్యూస్):** రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో విలేజ్ రామగుండం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిల్లలకు నోటుబుక్కులు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు భవిష్యత్ తరాలకు దిక్సూచులుగా ఎదగాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అదేవిధంగా వారి వారికి వివిధ రంగాలలో ఉన్న ప్రతిభను సానబెట్టి చరిత్రను సృష్టిస్తూ చరిత్రలో గొప్పవారుగా మిగులుతూ, కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ చంద్రయ్య, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యా కమిటీ



చైర్మన్ కొంతం పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు రమేష్ పటేల్, ఈదునూరి వెంకటస్వామి, నామాల కుమార్ పటేల్, సుధగోని సతీష్ గౌడ్, కునారపు ప్రేమ్ కుమార్, ఎండి బాబా, కలువల మల్లేష్, ఆరు ముళ్ళ ప్రసాద్, గొట్టే శ్రీనివాస్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ.. ప్రశంసా..




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26(నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న తోట శ్రీకాంత్ ఎంపికయ్యారు. దీంతో ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సతీష్, చైర్మన్ సుర్మిళ్ళ వేణు, సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఆర్జీ టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

8ఇంక్లైన్ కాలనీ, జనవరి26, నినాదం న్యూస్.) : ఆర్జీ టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజ్యాంగం తోడ్పడుతుందని జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చాలా దేశాలు తిరిగి నిపుణుల తో కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో ప్రసిద్ధి చెందిందని చాలా దేశాలు మన రాజ్యాంగం స్ఫూర్తిగా అక్కడి సంక్షేమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయని భారత రాజ్యాంగం పూర్తిగా అమలైన రోజు దేశ ఆర్థిక వ్యవస్థ తో పాటు భారతదేశ అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తి తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ సింగరేణి కార్మికులకు అనేక హక్కులు అమలు చేశారని దాని ప్రభావమే ఈరోజు సింగరేణిలో యువ కార్మికులు అధికారులు మహిళా ఉద్యోగులు, ఉద్యోగ అవకాశాలు పొందారని రానున్న రోజుల్లో రాజ్యాంగ స్ఫూర్తితోనే కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ కార్మికులకు న్యాయం చేస్తామని రాబోయే ఎన్నికల్లో తిరిగి గెలుపొందుతామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ చెరుకు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ కిషన్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, గుడెల్లి రామచందర్ ,బేతి రవితేజ, హరి ప్రసాద్, మధుకర్ రెడ్డి , దాసరి శ్రీనివాస్, వెంకటేష్, కూర తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి ,రాజారామ్, రవీందర్, మురళి ,చౌడ శ్రీనివాస్ ,బురికి రమేష్ నారాయణ, శంకర్, రత్న రాజిరెడ్డి, రాకేష్, రామచందర్, శ్రీనివాస్, కమలాకర్, శశాంక్, సంపత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**8ఇంక్లైన్ కాలనీ, జనవరి26, నినాదం న్యూస్) :** 8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం బీ ఆర్ అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో 8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి

**కోదాడ,జనవరి 26 (నినాదం న్యూస్):** గ్రామ పంచాయతీల, ఎంపీటీసీల, జెడ్పిటీసీల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగియగా ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలము 2024 జులై మూడున, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం జూలై 4న ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన లోకి మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు వెళ్లాయి. నేటికీ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు కొనసాగుతున్నాయి. కుల గణన కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వము జాప్యం చేస్తుంది. ప్రస్తుతం కుల గణన పూర్తయింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీల చైర్ పర్సన్ లు, కౌన్సిలర్స్ పదవీ కాలము ఈనెల 26 తో ముగిసింది. వారు కూడా ఇక మాజీలుగా మారారు. ప్రభుత్వము మున్సిపాలిటీలను సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగించేందుకు ఆదివారం ప్రభుత్వం జీవో జారీ చేసింది.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలక సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పురపాలక సంఘాలు ఉన్నాయి. 19 మంది చైర్ పర్సన్స్ 19 మంది వైస్ చైర్మన్లు 416 మంది కౌన్సిలర్లు ఉమ్మడి జిల్లాలో ఉన్నారు. వీరంతా మాజీలు మారారు




యాదాద్రి భువనగిరి జిల్లాలో 104 మంది కౌన్సిలర్లు, నల్లగొండ జిల్లాలో 171 మంది కౌన్సిలర్లు, సూర్యాపేట జిల్లాలో 141 మంది కౌన్సిలర్లు ఉన్నారు. . పలుచోట్ల అభివృద్ధిపై కౌన్సిలర్లు ఆందోళనలు చేపట్టిన సంగతి సమస్యలపై అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘాల కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పురపాలక సంఘాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లోఉన్నాయి. పదవి కాలము ముగియడంతో చైర్మన్లు, కౌన్సిలర్లు బిల్లులు వస్తాయా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేసి బిల్లు రాక చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారు. బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని సర్పంచులు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు కూడా చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు వస్తాయో అనే ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగే లోపే బిల్లులు మంజూరు చేస్తే తమ ఇబ్బందులు తొలుగుతాయని అంటున్నారు. లేకపోతే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలన నిర్వహిస్తే మరిన్ని సమస్యలు ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంవత్సర కాలంగా మండల పరిషత్, జిల్లా పరిషత్, పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 మంది ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, 31 జడ్పిటిసిలు, 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించిన తర్వాతే ప్రభుత్వము మున్సి పాలిటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఈలోపు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించనున్నారు.

# గణతంత్ర దినోత్సవ రోజున ఆగని మూగ జీవాల బలి

- యదేచ్ఛగా కొనసాగిన మాంసం విక్రయాలు
- పట్టించుకోని అధికారులు, ధనార్జనే లక్ష్యం అంటున్న వ్యాపారులు



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు అధికారులు జరుపుకుంటే కొంతమంది కటిక వ్యాపారులు మాత్రం తమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగించారు. 26 జనవరి రోజున మద్యం మాంసం విక్రయాలు జరుపకూడదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కొంతమంది ధనార్జనే లక్ష్యంగా మూగజీవాలను అడ్డంగా బలిచ్చి తమ వ్యాపారాన్ని కొనసాగించారు. ఒకవైపు ప్రజలందరూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు మూగజీవాలను చంపి యదేచ్ఛగా మాంసం విక్రయాలు కొనసాగించారు. ఈ విషయాన్ని కొంతమంది మీడియాకు సమాచారం అందించగా మీడియా తనదైన శైలిలో మాంసం విక్రయాల వీడియోలను సేకరించింది. అభం శుభం తెలియని మూగజీవాలను అమానుషంగా చంపి వ్యాపారం చేస్తుంటే అధికారులు చూసి చూడనట్టు ఉండడం పలు అనుమా నాలకు తావిస్తుంది. ఆదివారం పట్టణంలో గొడ్డు మాంసాన్ని యదేచ్ఛగా విక్రయిస్తున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. కనికరం లేకుండా 26 జనవరి రోజున జంతుబ లిని చేయడం చట్టరీత్యా నే రం అయినప్పటికీ చట్టం మా చుట్టూ అనే చందంగా వ్యాపారులు ఇలా చేయడం చర్చనీయాంశం.

**ఇక్కడ ప్రతిరోజు ఇదే తంతు....**

వాస్తవానికి ప్రభుత్వ పశు వైద్యాధికారి ధ్రువీకరించిన జంతువులను వధించాల్సి ఉండగా కొంతమంది వ్యాపారులు తమకు ఇష్టం వచ్చినట్టుగా ఆవు దూడ గొడ్డు లను చంపి మాంసం విక్రయాలు జరుపుతున్నారు. ఇంత జరిగిన అధికారులు పట్టించుకోకపోవడం దాదులు నిర్వహించక పోవడం వెనక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. ప్రతిరోజు జరిగే ఈ తంతుకు బాధ్యులెవరు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు 26 జనవరి రోజున జంతు వధ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

# కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న నాగమణి

**డోర్నకల్ జనవరి 26 (నినాదం న్యూస్)** ఉత్తమ అంగన్వాడి ఆయాగా అజ్మీర నాగమణి. ఆదివారం 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డోర్నకల్ ఉయ్యాలవాడ సెక్టార్ పరిధిలోని దుబ్బతండ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో ఆయాగా పని చేస్తున్న అజ్మీర నాగమణి విధి



నిర్వహణలో వారి చేసే మంచి పనులను గుర్తించి మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బెస్ట్ ఆయాగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్, మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందజేశారు.

## క్షుద్ర పూజలు కలకలం

### -పోలీసుల అదుపులో నలుగురు



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** నస్పూర్ మున్సిపాలిటీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. క్షుద్ర పూజలు కలకలం రేపింది. కోట్లలో డబ్బుల వర్షం కురిపిస్తాయని మాయమాటలు చెప్పి ఓ యువకుడిని నుండి బలవంతంగా రెండు లక్షలు డబ్బులు వసూలు చేసిన సంఘటన నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల లో నివాసముండే మాదంశెట్టి ప్రభంజన్ స్థానికంగా ఉండే రంజిత్, బాలకృష్ణ ఇద్దరు వ్యక్తులు క్షుద్ర పూజలు చేస్తే డబ్బులు సులభంగా సంపాదించుకోవచ్చని మాయమాటలు చెప్పారు. మహారాష్ట్ర కు చెందిన పూజారి తెలుసని అతనికి దైవిక శక్తులు ఉన్నాయని, అతను దైవాన్ని ఆవాహన చేసుకుని డబ్బుల వర్షం కురిపిస్తాడని నమ్మించారు. రెండు లక్షలు పెట్టమని దానికి అధిక మొత్తం లో డబ్బు సంపాదించవచ్చని చెప్పగా, అట్టి మాటలకూ ఆకర్షితుడై ఈనెల 24 రాత్రి 11 గంటలకు హౌసింగ్ బోర్డు కాలని చెందిన ఐత సత్యనారాయణ ఇంటికి రెండు లక్షలు పట్టు కోని వచ్చాడు. అక్కడ పూజారి తో పాటు కొంతమంది వ్యక్తులు ఉన్నారు. అదే రోజు రాత్రి రెండు గంటల సమయంలో అఘోరి, ప్రశాంతి కలిసి క్షుద్ర పూజలు చేస్తుండగా అతనికి అనుమానం రావడంతో మధ్యలో డబ్బు తీసుకొని పోతుండగా వారందరూ కలిసి అతన్ని అడ్డగించి డబ్బులు ఇవ్వమని లేకపోతే ఇక్కన్నే చంపుతామని బెదిరించగా, తన వద్ద ఉన్న డబ్బులు వారికి ఇచ్చి వారి నుండి తప్పించుకొని నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఆదివారం గ్యాంగ్ లో నలుగురిని పట్టుకొని రిమాండ్ కు తరలించారు. పరారి లో ముగ్గురు ఉన్నారని ఎస్ఐ పేర్కొన్నారు.

## మురిసిన త్రివర్ణ పతాకం

### 300 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26 (నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీరాంపూర్ లోని విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు 300 మీటర్ల జాతీయ పతాకంతో ప్రదర్శన చేశారు. జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ దేశభక్తిని పెంపొందించింది. ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపల్ జాహిద బేగం, నస్పూర్ పుర చైర్మన్ సుర్మిల వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. చిన్నతనం నుంచి దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇబ్రహీం, కౌన్సిలర్ పూదరి కుమార్, ట్రస్మా నాయకుడు మల్లెత్తుల రాజేంద్రపాని తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం అధికారుల సమన్వయంతో

# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధి





**- మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి.**
**- మేయర్, డిప్యూటీ మేయర్, పాలకవర్గ సభ్యులను, సన్మానించిన కమిషనర్ సాబీర్ అలీ**

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ సభ్యులు అధికారులు సిబ్బంది సమన్వయ సహకారంతో సమగ్ర అభివృద్ధి సాధించామని మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక వర్గం పదవీ కాలం ముగింపు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాబేర్ అలీ ,అధికారులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను , కార్పొరేటర్లను,కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా మేయర్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని,మోడ్రన్ కార్పొరేషన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేశామని తెలిపారు.కార్పొరేషన్ అభివృద్ధిలో భాగస్వామ్యులైన డిప్యూటీ మేయర్,కమిషనర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సమన్వయంతోనే ఇది సాధ్యమైందని వివరించారు.మాకు మొదటి నుండి సహాయ సహకారాలు అందించిన ఎం.ఎల్.సి ,ఎంఎల్ఏ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా అవకాశాన్ని కల్పించిన కార్పొరేషన్ ప్రజలకు ఎల్లపుడూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, పదవి లో ఉన్నా లేకున్నా ప్రజలలో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మేయర్ ,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు కమిషనర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు,ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కు నివాళుర్పించిన

# పంచాయతీ కార్యదర్శి



**కొడంగల్ నినాదం:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శి శోభరాణి పూలమాల వేసి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవం అంటే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం అని ఈసందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకోవడం భారత పౌరులుగా మనందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మల్లికార్జున్ పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు అందుకున్న డిఇఇ జీవన్ సింగ్



**చింతపల్లి ,జనవరి 26 ( నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డి ఇ ఇ గా పనిచేస్తున్న జీవన్ సింగ్ ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడమే గాక, అమ్మ ఆదర్శ పాఠశాల, మనబడి మన ఊరు, భవనాలను సకాలంలో నిర్మింపజేయడంలో ప్రభుత్వ, ప్రజల మన్నలను పొందాడు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఉత్తమ ఇంజనీరు అవార్డుకు ఎంపిక చేశారు.76వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ పి. శరత్చంద్ర పవర్,కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఆదివారం ఉత్తమ అవార్డును అందుకున్నారు. డీఈఈ జీవన్ సింగ్ ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ఇ ఇ రామచంద్రారెడ్డి, మండల వివిధ శాఖల అధికారులు జీవన్ సింగ్ ను అభినందించారు.

## 9వ వార్డులో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26(నినాదం న్యూస్):** ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని 9 వ వార్డులో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను మాజీ కౌన్సిలర్ యు. మహేష్ ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్ పదవి కాలం ముగియడంతో వార్డ్ లోని అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి,శశికళ, ఆయాలు రేణుకా,రాధ,స్వప్న ఆశ వర్కర్లు దస్తమ్మ,నర్మదా మున్సిపల్ వాటర్ సిబ్బంది ఆంజనేయులు, వెంకటేష్,అనిల్,పాండు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది అనిత,తిమ్మ ఎలక్ట్రిషన్ పాషా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ వార్డ్ ఆర్పీ రాధ మీడియా మిత్రులు లక్ష్మణ్ లను ఘనంగా శాలువా,పూలదండ, మెమోంటో తో సత్కరించారు.... ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరచిపోలేనని సహకరించిన అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద తో కలిసి జాతీయ పతావిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జనవరి 26 (నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్వాల్ మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ ఉప కమిషనర్ శ్రీనివాసరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేత బెస్ట్ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు సంవత్సరం 2024u2025 ఆక్టివిటీస్ చేసి నందుకు ఉత్తమ ఎంప్లాయి వెంకటేష్ ను ఎమ్మెల్యే మర్రి సన్మానించారు. కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, అనిల్ కిషోర్, మున్సిపల్ సిబ్బంది కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**అల్వాల్, జనవరి 26 (నినాదం న్యూస్):** విజయ గణపతి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ లో పాల్గొన్న ఎస్సై సురేష్, అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల బలవంత రెడ్డి జెండా ఆవిష్కరించేశారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చాందిభాయి పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, జనవరి 26 (నినాదం న్యూస్):** చాందీ బాయి పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా అమన గల్ మండల తండా ఆవరణలో చాందీ బాయి మొదటి వర్ధంతివేడుకలను పురస్కరించుకుని తన నివాసం వద్ద భారతీయ జనతా పార్టీ రాము నాయక్, తరుణ్ భీచ్యా నాయక్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... చాందీ బాయి పరిపూర్ణ నాయకురాలని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆమె ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. ఆమె పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆమె ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు కృష్ణ నాయక్, రూప్ సింగ్ నాయక్, రామ్ సింగ్, పవన్, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు